క్లుప్తంగా

ఎంపీకి వినతి



మహబూబాబాద్ రూరల్: సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీ పోరిక బలరాంనాయక్‌కు ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న, సీఆర్పీ లింగమూర్తి, పీటీఐ నారాయణ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సీఎం ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలన్నారు.

బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



నర్సింహులపేట: నిర్మల్ జిల్లాలో ఈనెల 14,15,16 తేదీల్లో నిర్వహించే బాలబాలికల జూనియర్ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు మండలంలోని హైస్కూల్‌కు చెందిన బాలికలు వసంత, బిందు, జలజ, సరిత ఎంపికైనట్లు హెచ్‌ఎం రామ్మోహన్‌రావు, పీడీ శంకర్‌నాయక్ తెలిపారు.

తొర్రూరు రూరల్: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు మండలంలోని మాటేడు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు హారిక, సుస్మిత ఎంపికై నట్లు హెచ్‌ఎం ప్రభాకర్ శుక్రవారం తెలిపారు.

విజయవంతం చేయాలి

నెహ్రూసెంటర్: ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 30వ తేదీన చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ సంఘాల నాయకులు పర్వత కోటేష్, శివ్వారపు శ్రీధర్, లింగన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్యభవన్‌లో చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జబ్బార్, నాగేశ్వర్‌రావు, లక్ష్మయ్య, రాము పాల్గొన్నారు.

కరకట్టల అభివృద్ధికి చర్యలు

తొర్రూరు రూరల్: చెరువులు, కుంటల కరకట్టల మరమ్మతుల అభివృద్ధికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు నీటి పారుదలశాఖ ఎస్‌ఈ ఆర్.సుధీర్ తెలిపారు. ఇటీవల భారీ వర్షాలతో గండిపడిన మండలంలోని వెలికట్ట గ్రామ చెరువు కరకట్ట మరమ్మతు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈఆర్ రమేష్‌బాబు, డీఈ సునీల్‌కుమార్, ఏఈ శ్రీనివాస్‌రావు, నాయకులు దీకొండ శ్రీనివాస్, సోమన్న, ప్రభాకర్, వెంకన్న పాల్గొన్నారు.

ఓటర్ జాబితా ప్రదర్శన

కురవి/గార్ల/డోర్నకల్/మహబూబాబాద్ రూరల్/కేసముద్రం: గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రదర్శించినట్లు ఎంపీడీఓ వీరబాబు తెలిపారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో జాబితాను ప్రదర్శించారు. అభ్యంతరాలను 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో స్వీకరిస్తామని తెలిపారు.

సభ్యత్వ నమోదు

గార్ల: 317 జీఓ ద్వారా ఇతర జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుల సమస్య 2నెలల్లో పరిష్కారం అవుతుందని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బద్రినారాయణ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి సతీష్‌రెడ్డి, సీహెచ్ రమేష్, సురేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, మంజుల పాల్గొన్నారు.

పూజలు.. అన్నదానాలు

గార్ల: గార్లలోని జెండాబజారులో ప్రతిష్ఠించిన గణేశ్ మండపం ఎదుట శుక్రవారం వేదపండితుడు చిదంబరం మంత్రోచ్చారణల నడుమ మహిళలు కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పుల్లఖండం కవిత, తరంగిణి, కవిత, బిందు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని ఆది దేవా వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణనాథుడి ఎదుట మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు.

నర్సింహులపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాల వద్ద శుక్రవారం ఘనంగా వరలక్ష్మి పూజలు నిర్వహించారు.

గణేషుడికి భక్తుల పూజలు

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని కంకర బోర్డు కాలనీలో దృశ్యంత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన పదిహేను అడుగుల బడా గణేషుడికి శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మరిపెడ/మరిపెడ రూరల్: అన్నదానాల్లో కన్న అన్నదానం గొప్పదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు గుగులోతు రవి అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని శ్రీ సాయి వెంకటేశ్వర కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న గణపతి మండపం వద్ద శుక్రవారం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

కురవి: మండల కేంద్రంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని కురవి ఎస్సై గండ్రాతి సతీష్ ప్రారంభించారు. సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సంగెం భరత్, మాజీ వార్డు సభ్యుడు ఆమెడ మల్లికార్జున్, నిర్వాహకులు పాల్గొన్నారు.



గార్ల: పూజలు చేస్తున్న భక్తులు



నర్సింహులపేటలో..



మరిపెడలో అన్నదానం..



కురవి: అన్నదానం ప్రారంభిస్తున్న ఎస్సై సతీష్

గార్ల: గార్లలోని తహసీల్దార్ బజారులో గణేశ్ మండపం వద్ద అన్నదానం కార్యక్రమాన్ని ఎస్సై జీనత్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, బానోత్ హతీరాం, కుమారస్వామి పాల్గొన్నారు.

బయ్యారం: మండలంలోని రామాలయం, గౌరారంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జాతీయ హిందీ భాషా దినోత్సవం

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం జాతీయ హిందీ భాషా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయుడు బి.వెంకన్నను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దాశరథి శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుడు మాడిశెట్టి సూర్యప్రకాష్, హెచ్‌ఎం ధారావత్ భద్రు, ఉపాధ్యాయులు మౌనిక, పవన్ రాజ్, శ్రీదేవి, కృష్ణమూర్తి, బొడ్డుపల్లి శంకర్ పాల్గొన్నారు.

గార్ల: మండలంలోని సీతంపేట హైస్కూల్లో జాతీయ హిందీ భాషా దినోత్సవంను శుక్రవారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరునాయక్, గౌరవ అధ్యక్షుడు శివనాయక్, హిందీ ఉపాధ్యాయుడు భావ్‌సింగ్, హెచ్‌ఎం వీరభద్రం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని దాట్ల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో హెచ్‌ఎం కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, స్వప్న, రమేష్, రామయ్య, మాధవి పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: హిందీ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థులు

మానవత్వంతో దాతలు ముందుకు



డోర్నకల్: దుస్తువులు పంపిణీ చేస్తున్న జెడ్పీ సీఈఓ నర్మద, హెలెన్‌రాణి

డోర్నకల్: వరద ముంపు గ్రామాల్లో బాధితుల ఇబ్బందులను గమనించిన దాతలు వారిని ఆదుకునేందుకు మానవత్వంతో ముందుకొస్తున్నారని జెడ్పీ సీఈఓ నర్మద తెలిపారు. డోర్నకల్‌కు చెందిన సెయింట్ ఆగ్నెస్ పాఠశాల ప్రిన్సిపాల్ హెలెన్ రాణితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సీరోలు మండలం దుబ్బగడ్డతండా, మోదుగ్గడ్డతండా, డోర్నకల్ మండలం ముల్కపల్లి గ్రామాల్లో వరద ముంపు బాధితులకు నూతన దుస్తువులు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సంస్థతోపాటు హైదరాబాద్‌కు చెందిన భారత సేవా సంఘం ఆధ్వర్యంలో మూడు గ్రామాల బాధితులకు దుస్తులను పంపిణీ చేశారు.

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెం, నర్సింహులపేటలో వరద బాధితులకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన వీఆర్ విత్ ఫౌండేషన్ ప్రతినిధులు నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్లు స్రవంతి, శ్రీధర్ నాయుడు, సభ్యులు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: మండలంలోని ముంపు గ్రామం ఉల్లెపల్లి బాధిత కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, చీరలు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ వరప్రసాద్, మాధవపెద్ది వెంకట్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. మండలం బాల్నిధర్మారంలో వెంకటి నర్సింహారావు, లక్ష్మీనారాయణ, రమేష్, శ్రీనివాస్ సతీష్‌లు దుస్తువులు పంపిణీ చేశారు.

బయ్యారం: మండలంలోని రామచంద్రాపురం పంచాయతీల్లో బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేశారు.

చెరువు, కుంటలను పరిరక్షించాలి

నెహ్రూసెంటర్: జిల్లాలోని చెరువు, కుంటలను పరిరక్షించాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సింగని అశోక్, పిల్లి దశరథం, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ బీమానాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నడిగడ్డ ముదిరాజ్ సంఘ భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో చెరువులు, కుంటలు 11 ఉన్నాయని, 900మంది మత్స్యకార్మిక కుటుంబాలు వాటిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. చెరువులు, కుంటలను పూడ్చి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నాలాలో రాత్రికి రాత్రే విద్యాసంస్థలు, అక్రమ నిర్మాణాలను చేపట్టారని ఆరోపించారు. 'హైడ్రా' మాదిరిగా జిల్లాలో 'మాడ్రా' తీసుకువచ్చి అక్రమ నిర్మాణాలను తొలగించాలన్నారు. ఈ సమావేశంలో భూముల నాగరాజు, పుచ్చ బాలకృష్ణ, పొక్కుల కాంతారావు, దేశబోయిన వెంకటస్వామి, ఉపేందర్, అనిత, రాధాకృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

నేడు విద్యుత్ సరఫరా బంద్

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని కొత్త బజారులో విద్యుత్ సరఫరాకు నేడు ఉదయం 8 గంటల నుంచి 10గంటల వరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ సబ్ ఇంజనీర్ హెచ్.మధు శుక్రవారం తెలిపారు.

కురవి: మండలంలోని అయ్యగారిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు(శనివారం) ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శారద శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కురవి, తిర్మలాపురం, అయ్యగారిపల్లి, నల్లెల్ల గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

విరాళం అందజేత

మహబూబాబాద్: టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు రూ.50,500ను ముఖ్యమంత్రి సహాయ నిధి పేరిట డీడీ తీసి అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్, శ్రీహరి, మధు, లచ్చయ్య, రియాజ్, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి



తొర్రూరు: నివాళులర్పిస్తున్న నాయకులు



కురవిలో..

సాక్షి నెట్‌వర్క్: సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని వామపక్ష పార్టీల నాయకులు తెలిపారు. ఏచూరి మృతికి సంతాపంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సీపీఎం, సీపీఐల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

బీవీపీ జాతీయ బృంద గీతాల పోటీలు



బహుమతి అందజేస్తున్న బీవీపీ బాధ్యులు

మహబూబాబాద్ అర్బన్: భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో జాతీయ బృందగీతాల పోటీలు స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ శుక్రవారం నిర్వహించారు. హిందీ, సంస్కృతం విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రథమ బహుమతి, మహాత్మ జ్యోతిరావు పూలే హైస్కూల్ ద్వితీయ బహుమతి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తృతీయ బహుమతి గెలుపొందారన్నారు. తెలుగు జానపద విభాగంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రథమ బహుమతి, గీతాంజలి హైస్కూల్ ద్వితీయ బహుమతి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తృతీయ బహుమతి గెలుపొందారని, రెండు విభాగాలలో ప్రథమ బహుమతి గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సౌత్ రీజినల్ సెక్రటరీ వీవీ.నాగేందర్, బీవీపీ రాష్ట్ర బాధ్యులు నలుసాని ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి సత్యనారాయణ, బీవీపీ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

నాసిరకంగా డబుల్ బెడ్రూం ఇళ్లు

కురవి: మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించిన కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి కట్ల కృష్ణయ్య మాట్లాడుతూ.. ఇళ్లను కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించాడని, రోడ్డుకు కింది భాగంలో నిర్మించడంతో వర్షాలకు కాలనీ మునిగిపోతున్నాయని తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతిబసు, వెంకన్న, వీరభద్రం, జమాల్, వీరయ్య, పద్మ, నరసయ్య, సరిత, వినోద, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెహ్రూసెంటర్: వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడారు. ఈ సమావేశంలో భాస్కర్, సైదులు, నాగేశ్వర్‌రావు, రమేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నిజాం చెరువులోనే నిమజ్జనం

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలైన ఈదులపూసపల్లి, జమాండ్లపల్లి, అనంతారం, రజాలిపేట, బేతోలు, శనిగపురం గ్రామాలలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను కూడా నిజాం చెరువులోనే నిమజ్జనం చేయాలని కమిషనర్ నోముల రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఐటీ హబ్‌ను సందర్శించిన 'మోడల్' విద్యార్థులు

డోర్నకల్: ఖమ్మంలోని ఐటీ హబ్‌ను శుక్రవారం మోడల్ స్కూల్ వృత్తి విద్యా కోర్సు విద్యార్థులు పరిశీలించారు. ఐటీ ప్రొఫెషనల్ల ద్వారా కోర్సుకు సంబంధించిన మెలకులవలు నేర్చుకున్నారు. విద్యార్థుల వెంట కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కృష్ణబాను, వైస్ ప్రిన్సిపాల్ బి.విజయజ్యోతి, ఒకేషనల్ ట్రైనర్లు ఫణికమల్, వీరబాబు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో మొరంతో చదును

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గల జెడ్పీహైస్కూల్ ఆవరణం ఇటీవల కురిసిన వర్షాలతో బురదమయంగా మారింది. దీంతో పిల్లలు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈమేరకు గ్రామానికి చెందిన ఏర్పుల కుమారస్వామి అనే వ్యక్తి స్పందించి, తన సొంతఖర్చులతో పాఠశాల ఆవరణంలో మొరం పోయించి, చదును చేయించాడు.

నాలాల పరిశీలన

కేసముద్రం: మండల కేంద్రంలో వరదనీరు వెళ్లే నాలాలను ఇరిగేషన్ శాఖ ఈఈ నారాయణ, డీఈ కుమారస్వామి, ఏఈ శివకుమార్, ఆర్‌ఐ బాబు, సర్వేయర్ శ్రావణ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఇట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు వారు తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

పెద్దవంగర: మండలంలోని ఎల్బీతండా ప్రాథమిక పాఠశాల్లో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు బానోతు భీమాను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశాడు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్‌కుమార్, హెచ్‌ఎం సీహెచ్ దయాకర్, ఉపాధ్యాయులు సరిత, ఏఏపీసీ చైర్మన్ విజయ, దేవేందర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

పెద్దవంగర: మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన మొగులగాని వెంకటసోములు(70) అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శుక్రవారం మిత్రులు పరామర్శించి రూ.10నగదు అందజేశారు. కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, పాక శ్రీనివాస్, ఆవుల మహేష్, నారబోయిన రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

వైద్యశిబిరం

మరిపెడ రూరల్: మండలంలోని గుండెపుడి గ్రామంలో జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును శుక్రవారం ఏర్పాటు చేశారు. వైద్యుడు గుగులోతు రవి 250 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనవికాస నిర్వాహకురాలు గంధసిరి ఉపేంద్ర, వైద్య సిబ్బంది కృష్ణ, ఆచార్యులు, ఏఎన్‌ఎం లలిత, ఆశలు శైలజా, విజయలక్ష్మీ, ఇంద్రజ పాల్గొన్నారు.

పరామర్శ..

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ 29వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య సతీమణి సూర్ణపు సావిత్రి ఇటీవల మృతిచెందగా ఎంపీ పోరిక బలరాంనాయక్ శుక్రవారం బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఎంపీ వెంట అర్బన్ అధ్యక్షులు అంజయ్య, అల్లం నాగేశ్వరరావు, కత్తి స్వామి, తదితరులు ఉన్నారు.

చెరువు కట్టకు మరమ్మతులు

కురవి: మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపైకి వెళ్లేందుకు నిర్మించిన మట్టి రోడ్డు వర్షాలకు తెగిపోవడంతో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ అధికారులు మరమ్మతు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు అవిరె మోహన్‌రావు, బాదె వీరభద్రం పాల్గొన్నారు.

పోషకాహార వారోత్సవాలు

కొత్తగూడ: పోషకాహారమే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుందని సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం వేలుబెల్లిలో నిర్వహించిన పోషకాహార వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు.

టై, బెల్టుల అందజేత

కేసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో శివంబుక్‌స్టాల్ యజమాని సుగన్‌సింగ్ ఆధ్వర్యంలో 285 మంది విద్యార్థులకు శుక్రవారం టై, బెల్టులను ఉచితంగా అందజేశారు.

'లయన్స్ క్లబ్‌తో సంబంధం లేదు'

మహబూబాబాద్: ఇటీవల లయన్స్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీసత్య లైన్స్ కంటి హాస్పిటల్ పేరిట ఏర్పాటు చేసిన ఆస్పత్రికి మానుకోట లయన్స్ క్లబ్‌కు ఎలాంటి సంబంధం లేదని లయన్స్ క్లబ్ రిజియన్ వీఐ రామసహాయం వెంకట్‌రెడ్డి, క్లబ్ మానుకోట అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముందస్తు అరెస్టులు

గార్ల: మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్ వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులను గార్ల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రాధాకృష్ణ, రమేష్, బాలునాయక్, శ్రీనివాస్ ఉన్నారు.

డోర్నకల్: ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీల మధ్య వివాదం జరగడంతో పలు గ్రామాల్లోని బీఆర్‌ఎస్ నాయకులను శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్ట్ చేశారు. నాయకులు బాలునాయక్, వెంకటరెడ్డి, విద్యాసాగర్, విజయపాల్‌రెడ్డి, పాండునాయక్ సమ్మిరెడ్డి, మోహన్‌లను అరెస్ట్ చేసి మధ్యాహ్నం విడిచిపెట్టారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

గూడూరు: ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ బాబురావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎస్సై గిరిధర్‌రెడ్డితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు.

అలిగేటిలో వ్యక్తి గల్లంతు..!

బయ్యారం: ధర్మాపురం గ్రామానికి చెందిన పూనెం వెంకన్న(45) బహిర్భూమి కోసం ఇంటి నుంచి వెళ్లాడు. ఆ తరువాత ఇంటికి రాకపోవటంతో కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం వెతకగా అలిగేటి వద్ద చెప్పులతోపాటు కండువా కనపడగా వెంకన్న ఆచూకీ దొరకలేదు. దీంతో వెంకన్న నీళ్లలో గల్లంతైనట్టు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై తిరుపతి సందర్శించినప్పటికీ చీకటి పడటంతో గాలింపు చర్యలు సాధ్యం కాలేదు.

క్రైం కార్నర్..

22క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత



నెల్లికుదురు: అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం పట్టుకుని సీజ్ చేసిన సంఘటన మండలంలోని ఆలేరు బస్‌స్టాండ్ సమీపంలో శుక్రవారం జరిగింది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ మండలం అమోధ్య గ్రామానికి చెందిన గుగులోతు నెహ్రునాయక్ గూడ్స్ వాహనంలో 22క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటా పటిక తరలిస్తున్నట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆలేరు బస్‌స్టాండ్ వద్ద పోలీసు సిబ్బందితో కలిసి వాహనంలో తనిఖీ చేయగా నల్లబెల్లం ఉన్నట్లు గుర్తించామన్నారు. బెల్లం, వాహనం స్వాధీనం చేసకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నర్సింహులపేటలో 15 క్వింటాళ్లు

నర్సింహులపేట: మండలంలోని వశ్రాం తండా వద్ద బెల్లం, పటిక, టాటా ఏస్ వాహనం సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్సై లూనావత్ సురేష్ తెలిపారు. మండలంలోని గోల్ బోడ్కతండా నుంచి వశ్రాంతండాకు టాటా ఏసీలో 15క్వింటాళ్ల నల్లబెల్లం, ఒక క్వింటా పటికను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వశ్రాంతండాకు చెందిన నూనావత్ కోటేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కురవి/మహబూబాబాద్ రూరల్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం కురవికి చెందిన జంగాల సంతోష్‌కుమార్(38) మృతి చెందాడు. మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి.. గత నెలలో మహబూబాబాద్ నుంచి ద్విచక్రవాహనంపై సంతోష్‌కుమార్, అతని భార్య కురవికి వస్తున్నారు. ఈ క్రమంలో అతి వేగంగా వచ్చిన బొలేరో వాహనం వారి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఇరువురిని మహబూబాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సంతోష్‌కుమార్ పరిస్థితి విషమించగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి బామ్మర్ది కొండ్లె నిశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

న్యాయం చేయాలని రాస్తారోకో

కాగా మృతుడు సంతోష్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతుడి భార్య నితీష, తొమ్మిది నెలల కుమార్తె సాయిశ్రీతో కలిసి మృతుడి బంధువులు మహబూబాబాద్ పట్టణంలోని అండర్ బ్రిడ్జిలో శుక్రవారం రాత్రి రాస్తారోకో చేపట్టారు. టౌన్ సీఐ దేవేందర్, ఎస్సై విజయ్ కుమార్ రాస్తారోకో వద్దకు వచ్చి బాధితుడి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చినా సరే వారు రోడ్డుపై అలాగే ఉండిపోయారు.

కేసు నమోదు

కేసముద్రం: పెట్రోల్ పోసుకుంటానంటూ భయభ్రాంతులకు గురిచేసి, అధికారుల విధులకు ఆటంకం కలిగించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీధర్‌రాజు శుక్రవారం తెలిపారు. ఈనెల 11న ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జరిగిన శ్మశానవాటి స్థల వివాదం జరుగుతున్న క్రమంలో, అక్కడికి ఆర్‌ఐ, సిబ్బంది వెళ్లారు. ఈక్రమంలో గుజ్జునూరి వినోద్ అనే వ్యక్తి పెట్రోల్ పోసుకుంటా అంటూ, భయభ్రాంతులకు గురిచేసి, తమ విధులకు ఆటంకం కలిగించాడని ఆర్‌ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పోక్సో కేసు నమోదు

డోర్నకల్: బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ బి.రాజేష్ శుక్రవారం తెలిపారు. డోర్నకల్‌కు చెందిన బాలిక కళాశాలకు వెళ్లేందుకు బస్సు కోసం వస్తుండగా డోర్నకల్‌కు చెందిన అజయ్ అనే యువకుడు ద్విచక్రవాహనంపై తీసుకెళ్తానని చెప్పి అసభ్యకరంగా ప్రవర్తించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అజయ్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పాఠశాలకు వాటర్‌ప్లాంట్ బహూకరణ

పెద్దవంగర: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు చేస్తున్న సాయం అభినందనీయమని హెచ్‌ఎం బుదారపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.4 లక్షలు విలువ చేసే ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మనగ్రో మోర్ కోరమండల్ ఇంటర్ నేషనల్ లిమిటెడ్ సంస్థ తరఫున ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఆర్ విశ్వనాథన్, డీజీఎం ఎస్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఆర్ మానస, శివకోటి రెడ్డి, మహేష్, కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న విశ్వనాథన్

అమ్మడానికి కాదు.. ఆరబెట్టుకున్నారు

కేసముద్రం: పలు రకాల బుక్స్‌ను అమ్మేందుకు ఇలా నేలపై వరుస క్రమంలో బుక్స్‌ను ఉంచినట్లు ఉంది అనుకుంటే పొరపాటే.. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ షాపులోకి వరదనీరు చేరింది. దీంతో ఆ దుకాణంలో ఉన్న బిల్‌బుక్స్‌తోపాటు, పలు రకాల బుక్స్ తడిసి ముద్దయ్యాయి. శుక్రవారం ఎండ కొడుతుండటంతో తడిసిన ఆ బుక్స్‌ను, ఇలా షాపు ముందర ఆరబెట్టారు.



తడిసిన పుస్తకాలను నేలపై ఆరబెట్టుకున్న షాపు యజమాని